# బుడబుక్కలు

తెల్లవారుజామున సుమారు 4 గం॥ సమయంలో "అంబపలుకు జగదంబపలుకు" అంటూ ఢమరకం మోగించుకుంటూ గ్రామాలలోని నాలుగు మూలలకు వెళ్లి తర్వాత ఊరిపొలిమేర వెళ్లి చండీగ్రహాన్ని కట్టి తర్వాత ఇంటి ఇంటికి వచ్చి జరగబోయే సంగతులు చెప్పేవారు బుడబుక్కల వారు.

వారు తమ పూర్వవృత్తాంతం ఈ విధంగాచెబుతారు. త్రేతాయుగంలో శ్రీరామచంద్రమూర్తి జననానికి ముందు ఈశ్వరుడు డంభికాసురుడు అనే రాక్షసుని వధించి వాని వెన్నెముకను బుడబుక్కగుల్లగా అమర్చి వానియొక్క నరములను తాళ్లగా ఉపయోగించి, వాని చర్మాన్ని మూతలుగా ఉపయోగించి వాని మెదడును మైనంగా ఉపయోగించి ఢమఢమరనాదాన్ని వాయించి, ఆ ఢమరుకాన్ని ధరించి దశరథ మహారాజువద్దకు వచ్చి, భూత భవిష్యత్ వర్తమానాలను జ్యోతిష్యంగా మహారాజుకు



నలుగురు పిల్లలు పుట్టెదరని చెప్పటం జరిగింది. ఆ నాటి నుండి ఈ నాటి వరకు పల్లెలయందు, పట్టణాలయందు చేతిలో బుడబుక్క ధరించి నిశిరాత్రియందు లేచి బుడబుక్క వాయిస్తూ గ్రామదేవతను కట్టి భూత ప్రేత పిశాచానికి ఢాకినిని గద్దిస్తూ గ్రామంలోనికి వచ్చి ఇల్లు ఇల్లు తిరుగుతూ భూత భవిష్యత్ వర్తమానాలు చెబుతూ ఉంటారు. వీరిది సహద్దేవరపూజ - ఈ బుడబుక్కలసాయిల వారిలో 10 లేక 12 రకాలు ఉన్నారు. అరెశాయిలవారు, గదపాశాయిలవారు, చెంచుశాయిలవారు, యానాది శాయిలవారు, తురకశాయిలవారు, యడవల్ల శాయిలవారు మొదలగువారు.

వీరు గ్రామాలకు వెళ్లి సంక్రాంతి పండుగకు కొద్దిరోజులు అనగా రైతుకు పంట చేతికివచ్చేసమయంలో తిరిగి ఆ గ్రామవాస్థులకు జ్యోస్యం చెప్పచూ గ్రామస్థుల నుండి

వతను (సంవత్సరానికి ఒకసారి ఇచ్చుమొత్తం) తెచ్చుకొని ఆ వచ్చిన సొమ్ముతో సంవత్సరమొత్తము గడుపుచున్నారు.

బుడబుక్కల వాద్యాన్ని ఉడుక్క, పలుడక్క, డుక్క, డబ్‌డక్క అనికూడా పిలుస్తారు. ఈ వాద్యం గురించి మరియు బుడబుక్కలవారి గురించి ప్రస్థావన తెలుగు సాహిత్యంలో చాలాచోట్ల వ్రాయబడినది. వీరి గురించి మరియు వీరి వేషధారణ గురించి శ్రీ అయ్యలరాజు నారాయణామాత్యుని "హంసవింశతి" అను గ్రంథంలో ప్రస్థావించబడింది.

బుడబుక్కల వారు తెల్ల ధోవతీ, చొక్కా, నల్లకోటు వేసుకొని తలకు ఎర్రతలపాగా చుట్టుకొని నడుముకు ఒక గంట కట్టుకొని, వీపుమీద పెద్దపులి చర్మం ధరించి చిన్న ఢమరం పట్టుకొని, నడుముకు ఒక గంట కట్టుకొని, ఒక గొడుగు వేసుకొని "అంబపలుకు, జగదంబపలుకు" అంటు ఇళ్లవెంబడి తిరుగుతుంటారు. వీరి ఇంటి పేరులు బట్టి చూడగా వీరు కూడా "ఆరె" వారిలాగా మరాట్వాడా నుంచి వచ్చారని తెలుస్తోంది.

వీరు జోస్యం చెప్ప విద్యను పౌర్ణమి రాత్రులలో శ్మసానంలో పక్షులగూడి (శకునపక్షి) సాధన చేసి సాధించారని చెప్పకుంటారు. వీరు సాధారణంగా శ్రీ భవానీమాతను, శ్రీ ఆంజనేయ స్వామి వార్లను ఆరాధిస్తారు. బుడబుక్కల వేషదారులు చమత్కారముతో కూడిన పద్యములు చదువుచూ ప్రజలను అలరిస్తారు.